17 వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,4 జనవరి 2024

భూ హక్కుల చట్టం ప్రజల స్థిరాస్తికి నష్టం- ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు, మేజర్ న్యూస్:రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం తీసుకువచ్చిన భూ హక్కుల చట్టం ప్రజల స్థిరాస్తికి నష్టమని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లు గాంధీ బొమ్మలు సెంటర్లో బుధవారం భూ హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ పాలకొల్లు న్యాయవాదులు చేపట్టిన నిరసన దీక్ష శిబిరాన్నిఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు . ప్రజల పక్షాన ఉద్యమించిన న్యాయవాదులను ప్రత్యేకంగా అభినందించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు మాట్లాడుతూ భూ హక్కుల చట్టం రక్షణ చట్టం కాదని భక్షక చట్టమన్నారు . ఈ చట్టం ను రద్దు చేసే వరకు ప్రజలు పోరాటం చేయాలని, టిడిపి, జనసేన అండగా ఉంటుందని హామీ ఇచ్చారు . ఈ చట్టం వల్ల రాజకీయ ఒత్తిడికి, అవినీతికి అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రజల సొంత ఆస్తులను కొనాలి అన్నా,అమ్మాలన్నా, తాకట్టు పెట్టాలన్నా రెవెన్యూ అధికారుల దయా దక్షిణాల మీద ఆధారపడి ఉంటుందన్నారు. జగన్ ప్రభుత్వం విలువైన ప్రభుత్వ భూములను తాకట్టు అమ్మకం వంటివి చేస్తుందని ఎమ్మెల్యే రామానాయుడు ఆరోపించారు. మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజల స్థిరాస్తులను కూడా తాకట్టు అమ్ముకోవచ్చుననే దురుద్దేశంతోనే అవకతవకలైన భూహక్కుల చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఈ చట్టంను అసెంబ్లీలో టిడిపి వ్యతిరేకించిన 151 మంది మెజారిటీ ఎమ్మెల్యేలున్నారనే అహంకారంతో ఆమోదించింది అన్నారు. ఎమ్మెల్యే రామానాయుడు తో పాటు జనసేన నాయకులు సిద్ది రెడ్డి అప్పారావు ఉన్నారు.

జిల్లాలో 2,26,426 మందికి వైయస్సార్ పెన్షన్లు

రూ.2750నుండి 3వేల కు పెంపుమరో 4,096 కొత్త పెన్షన్లు మంజూరు
అన్నిరకాల పెన్షన్లు కలిసి 2,72,955 మందికి రూ.81.53 కోట్లు విడుదల

ఏలూరు,మేజర్న్యూస్ :"వైఎస్ఆర్ పింఛను" కానుక కింద జిల్లా వ్యాప్తంగా అన్నిరకాల పెన్షన్లకు సంబంధించి జనవరి నెలకు 2,72,955 మందికి రూ. 81.53 కోట్లు విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ చెప్పారు.బుధవారం వైఎస్ఆర్ పెన్షన్ కానుక పెంచిన పెన్షన్ రూ.3 వేలు అందించే కార్యక్రమంలో బాగంగా కాకినాడ లో జరిగిన కార్యక్రమం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొనగా ఏలూరు జిల్లా కలెక్టరేట్లోని విసి సమావేశ మందిరం నుంచి జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, పెన్షన్ లబ్దిదారులతో కలిసి జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర సాహిత్య మండలి చైర్ పర్సన్ పిళ్లంగోళ్ల శ్రీలక్ష్మీ, డిఆర్డిఏ పిడి డా.ఆర్.విజయరాజు, బి.సి.కార్పోరేషన్ ఇడి ఎన్. పుష్పలత, ఎస్ఇ కార్పోరేషన్ ఇడి కుముదినీసింగ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్దిదారులకు నమూనా చెక్కును అందజేయడం తోపాటు మరికొంతమంది లబ్దిదారులకు జనవరి నెల పెన్షన్ మొత్తాన్ని అందజేశారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక అవగాహన గోడపత్రికలను ఆవిష్కరించారు.వి.సి.అనంతరం జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఫించన్ల పంపిణీ కార్యక్రమము ప్రజాప్రతినిధుల సమక్షములో ఈనెల 8వ తేదీ వరకు ఆయా మండలాలు,మున్సిపాల్టీల్లో నిర్వహిస్తున్నా మన్నారు. వైఎస్ఆర్ పెన్షన్ కానుక కింద ఏలూరు జిల్లాలో 2,26,426 మందికి వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్యకార, కల్లుగీత కార్మికులు, చర్మకార్మికులు, ఒంటరి మహిళలకు జనవరి నుంచి రూ. 2,750నుంచి రూ. 3 వేలకు ప్రభుత్వం పెంపుదల చేసిందన్నారు.జిల్లాలో 2,26,426 మంది పెన్షన్లకు గాను పెంచిన మొత్తం కింద ప్రతినెలా అధనంగా రూ. 5.66 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదే విదంగా వీటితోపాటు జిల్లాలో మిగిలిన ఇతర రకాల పెన్షన్ల తో కలిసి మొత్తం 2,72,955 మందికి రూ. 81.53 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందులో జనవరి నెల నుంచి కొత్తగా మంజూరు చేసిన 4వేల 096 పెన్షన్లు ఉన్నాయన్నారు.ఇతర పెన్షన్ల కింద 42 వేల 433 మంది లబ్దిపొందుతున్నారన్నారు.జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో 2019 నుంచి ఇప్పటి వరకు లక్షా 8 వేల 905 కొత్త పెన్షన్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మంజూరు చేయడం జరిగిందన్నారు.గత నాలుగున్నర ఏళ్లల్లో రూ.1.47 లక్షలు చొప్పున ఒకోక్క అవ్వా, తాతల కుటుంబానికి ఇవ్వడం జరిగిందన్నారు. పెన్షన్ పెంపుతో మేనిఫెస్టో లో ఇచ్చిన హామీని నూరుశాతం అమలు చేసిన ఘతన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు.-పాలగొలుసు అమృతరావు, అమీనాపేట, ఏలూరు.. తెల్లవారకముందే తలుపుతట్టి గుడ్ మార్నింగ్ చెప్పి తమలాంటి వృద్ధులకు వాలంటీర్లు పెన్షన్ అందిస్తున్నారన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న పరిపాలన గతంలో ఎప్పుడూ చూడలేదన్నారు.-నీలపల్లి పూర్ణచంద్రరావు, దివ్యాంగుడు బావిశెట్టివారి వీధి, ఏలూరు. దివ్యాంగుడైన తనకు ఇంతవరకు పెన్షన్ లేక ఎంతో ఇబ్బందిపడ్డాను. అయితే జనవరి నెలలో తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు కావడం ఎంతో ఆనందంగా ఉంది.తనలాంటి దివ్యాంగుల కన్నీటి కష్టాలను పరిష్కరిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతగా ఉంటామన్నారు.

ఆర్థిక భరోసాగా సామాజిక పెన్షన్లు

వైయస్సార్ పెన్షన్ కానుక రూ.3 వేలకు పెంపు

భీమవరం,మేజర్న్యూస్:సామాజికపింఛన్లుఆర్థికభరోసాగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు.వైఎస్సార్ పెన్షన్ కానుక పథకం క్రింద పెంచిన పెన్షన్ రూ.3 వేలు అందించే కార్యక్రమంలో భాగంగా బుధవారం కాకినాడ రంగరాయ వైద్య కళాశాల మైదానంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్ మోహన్ రెడ్డి పాల్గొనగా.. జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల తమ్మయ్య, ఎంబీసీ కార్పొరేషన్చైర్మన్పెంద్రవీరన్న,పెన్షన్ లబ్ధిదారులతో కలసి పాల్గొన్నారు.ఈసందర్భంగాజిల్లా కలెక్టర్పి.ప్రశాంతి మాట్లాడుతూ సామాజిక భద్రత కింద అందచేస్తున్న "వైఎస్ఆర్ పింఛను" కానుక లబ్ధిదారులకుఆర్థిక భరోసాగా నిలుస్తుందని తెలిపారు. జిల్లాల్లో నేటి వరకు అర్హులైన 25రకాల పింఛన్దారులకు 2,38,321 మందికి రూ.69.97 కోట్లు అందజేస్తున్నామన్నారు. వీటిలో ఇప్పటి వరకు వున్న 1,96,624 మందికి జనవరి ఒకటి నుంచి 8రకాల ఫింఛన్ దారులకు వృద్ధాప్య, చేనేత కార్మికులు, వితంతు, కల్లుగీత కార్మికులు, ట్రాన్స్ జెండర్లు, మత్స్యకారులు, ఒంటరి మహిళలు, సాంప్రదాయ చర్మకారుల పింఛన్లురూ.2,750లకు రూ.250-లను కలిపిరూ.3వేలను పెంచడం ద్వారా రూ.4.92 కోట్లు, నూతనంగా మంజూరైన 4,274 మందికి రూ.1.28కోట్లుమొత్తం2,00,898 మందికి 6.29 కోట్ల రూపాయలను అదనంగా అందిస్తున్నామన్నారు. జిల్లాలో ఫింఛన్ల పంపిణీ కార్యక్రమము ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఈ నెల 2వ తేది నుండి 5వ తేదీ వరకు ఆయామండలాలు,మున్సిపాల్టీల్లో నిర్వహిస్తున్నామన్నారు. నియోజకవర్గాల వారీగా ఆచంట 30,415 మందికి రూ.8,80,74,000లు,భీమవరం32,078మందికి రూ.9,50,37,500లు,నరసాపురం 28,185మందికి రూ.8,28,55,000-లు,పాలకొల్లు 30,533మందికి రూ.8,94, 32,000లు, తాడేపల్లిగూడెం 32,581 మందికి 9,65,16,000-లు,తణుకు37493 రూ.10,99,85,500లు, ఉండి 36,562 మందికి రూ.10,68,43,500 లు, గణపవరం మండలంలో9,081మందికి రూ.2,67,91,500లు మొత్తం2,36,928 మందికి రూ.69,55, 35,000లు అందజేయడం జరుగుచున్నదని తెలిపారు. చివరిగాపింఛన్దారులఅవగాహన గోడ ప్రతిని ఆవిష్కరించి, లబ్ధిదారులకు నమూనా చెక్కును కలెక్టర్చేతులు మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ కార్పొరేషన్ రాష్ట్ర అధ్యక్షులు గుబ్బల తమ్మయ్య, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెంద్ర వీరన్న, డిఆర్డిఏ పిడి శివప్రసాద్ యాదవ్, జిల్లా గ్రామ వార్డు సచివాలయాలు అధికారి కేసిహెచ్ అప్పారావు, పింఛనర్లు, తదితరులు పాల్గొన్నారు.

చదువుల తల్లి సావిత్రిబాయి పూలేకి నివాళులు

ఏలూరు,మేజర్న్యూస్:విద్యద్వారానేసమాజ పురోగతి సాధ్యపడుతుందని ఆచరణలో రుజువు చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని వక్తలు కొనియాడారు చదువుల తల్లి క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 193వ జయంతి ఈరోజు ఉదయం స్థానిక ఆర్ఆర్ పేట లోని బీసీ సబ్ ప్లాన్ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు సాధనం పోరాట వేదిక ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా కార్యాలయంలో జరిగింది ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రజాశక్తి బుక్ హౌస్ నిర్వాహకురాలు హరిప్రియ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు బీసీ సబ్ ప్లాన్ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు మాట్లాడుతూ స్త్రీ విద్య కోసం తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే అడుగుజాడల్లో నడిచి ఎన్నో ఇబ్బందులను సైతం ఎదుర్కొని నిలిచి తన తోటి మహిళలకు తన ఇంటినే పాఠశాలగా మార్చి విద్యాబుద్ధులు నేర్పిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని వారు తెలిపారు.సావిత్రిబాయి పూలే ఆసియా సాధన కోసం పనిచేయటమే వారికి నిజమైన నివాళులని వక్త లు బీసీ సంఘం నాయకులు పత్తిపాటి రామకృష్ణ చందనాడ నందీశ్వరరావు కంది బలివేలు తదితరులు కొనియాడారు

పోలసానిపల్లి శ్రీ రామ మందిర ఆవరణలో భవానీల అన్న సమారాధన

భీమడోలు, మేజర్న్యూస్ : పొలసానిపల్లి. కుమ్మరి పేట లో గల శ్రీ రామ మందిరం ఆవరణ కేంద్రంగా పనిచేస్తున్న భవానీ మాత కమిటీ చేపడుతున్న ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు అభినందనీయమని గ్రామ సర్పంచ్ రహీమా బేగం హసేన దంపతులు తెలిపారు. కమిటీ బుధవారం చేపట్టిన మహా అన్న సమారాధన కార్యక్రమానికి సర్పంచి దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దంపతులు ప్రముఖులు గోపిశెట్టి భాస్కర రావుతో పాటు భవానీ మాత దీక్ష దారులు పల్లా శ్రీను ,లంక క్రాంతి కుమార్ ఇతరులను అభినందించారు.

అంగన్‌వాడీలు విధులకు హాజరుకావాలి

- కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ హితవు

ఏలూరు,మేజర్న్యూస్ : ప్రజా ప్రయోజనాల దృష్ట్యా అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మె విరమించాలని, జనవరి 5లోగా విధులకు హాజరు కావాలి ఏలూరు జిల్లాకలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఒక ప్రకటనలో కోరారు.ప్రభుత్వం సానుకూలం వ్యవహరించి కొన్ని కోర్కెలు అంగీకరించిన విషయాన్ని గ్రహించాలన్నారు. విధులకు హాజరు కాకుండా అధికారులు శాఖా పరమైన చర్యలకు ఆలోచనలు చేయకుండా వ్యవహరించాలని సూచించారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు పట్ల ప్రభుత్వం సానుభూతితోనే ఉందన్నారు. నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ ప్రతినిధులతో మంత్రుల బృందం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ముఖ్య అధికారులు వివిధ స్థాయిలలో ప్రభుత్వం పలు దఫాలుగా చర్చలు చేసివారిడిమాండ్లపైసానుకూలంగా స్పందించడంతో పాటు, ఇప్పటికే పెండింగ్‌లో ఉన్న అద్దెలు, కూరగాయల పోషు దినుసులు, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఖర్చులు, నిర్వహణ ఛార్జీలు విడుదల చెయ్యడం జరిగిందన్నారు. వీటితో పాటు అంగన్వాడీ హెల్పర్ లు అంగన్వాడీ వర్కర్ ల పదోన్నతి కల్పించేందుకు వయోపరిమితిని పెంపు, టి.ఏ.,డి. ఏలు, గరిష్ట వయోపరిమితిని 62 సంవత్సరాలుగా పెంపు, సేవా ముగింపు ప్రయోజనం రూ. 10 వేలు నుండి రూ.40 వేలుకుపెంపు ఉత్తర్వులు జారీ, అద్దెలు, నీరు, విద్యుత్ ఛార్జీలు, చీపుర్లు, ఫినాయిల్ మొదలైనవాటికోసం నిధులవిడుదల, అంతేకాకుండా.2019 నుండి అంగన్వాడీ వర్కర్ల జీతాలను రూ.11,500లకు,మినీ అంగన్వాడీ జీతాలను రూ.7వేలకు, అంగన్వాడీ హెల్పర్లజీతాలను రూ.7,000/- కు పెంపుదల, 2013సం. తరువాత తొలిసారిగా పదోన్నతలు కల్పించడం, సూపర్వైజర్ పోస్టులకు పరీక్షల వయోపరిమితి 45 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచడం జరిగిందన్నారు. సమ్మె కారణంగా బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పసిపిల్లలు పౌష్టికాహారం అందక ఇబ్బందులను పడుతున్నారని, ప్రజలలో భాగమైన మీరు ఈ విషయాన్ని గుర్తుంచుకొని వెంటనే సమ్మె విరమించాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆ ప్రకటనలో కోరారు.

6న నూజివీడులో వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభం

జిల్లా కలెక్టర్‌ను ఆహ్వానించిన మహిళా మండలి సమాఖ్య

ఏలూరు, మేజర్న్యూస్ :ఏలూరు జిల్లా నూజివీడు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నూజివీడులో ఈనెల 6వతేదీ శనివారం ఉదయం 9.00గంటలకు కొత్తగా ప్రారంభం కాబడుతున్న వైఎస్ఆర్ చేయూత మహిళా మార్ట్ ప్రారంభోత్సవానికి నూజివీడు మండల మహిళా సమాఖ్య పాలకవర్గ సభ్యులు,జిల్లాసమాఖ్య పాలకవర్గ సభ్యులు ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్‌కి అందజేసి ఆహ్వానించారు. నూజివీడుమండలంలోని62 గ్రామసంఘాలలోని 18,643సభ్యులు ఒక్కొక్కరు రూ.200 వాటాధనంతో కూడిన రూ.36 లక్షల పెట్టుబడితో వైఎస్ఆర్ చేయూతమహిళామార్ట్‌ను ప్రారంభిస్తున్నారు. కార్యక్రమంలో డిఆర్డిఏపిడి డా.ఆర్.విజయరాజు, తదితరు లు పాల్గొన్నారు.

పెన్షన్ల పెంపుదలతో పేదలకు ఆసరా - ఎమ్మెల్యే డిఎన్ఆర్

ముదినేపల్లి,మేజర్న్యూస్ : నిరాధారంగా ఉన్న వితంతువులు , వృద్ధులు , వికలాంగులకు ఆసరాగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో చెప్పిన విధంగా రూ 3వేలు పెంచడం అభినందనీయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. ముదినేపల్లి మండల పరిషత్ ప్రాంగణంలో వైఎస్ఆర్ పెన్షన్ కానుక , ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదలకు 25 లక్షలతో వైద్యం అందించేందుకు నిర్ణయం తీసుకుని సీఎం వారికి కార్పొరేట్ వైద్యం అందించడం జరుగుతుందన్నారు.ఇంటికి పెద్ద కొడుకుగా పేదలు బడుగు బలహీన వర్గాలను ఆదుకుంటున్న జగనన్నకు రానున్న ఎన్నికల్లో అందరూ మద్దతుగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ , జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ , వైస్ ఎంపీపీ చోప్పర్ల సునీత ,రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ , గంటా సంధ్య,డిఎల్పిఓరామారావు,ఎంపీడీవో పిమల్లేశ్వరి , తాహసిల్దార్ కె శ్రీనివాస్ , నాయకులు .కోమటి విష్ణువర్ధన్ , సోమ సత్యనారాయణ , రెడ్డి సతీష్ , మరీదు నాగయ్య , తాడంకి రాజేష్ , బోయిన రామరాజు ,కార్యదర్శులు ,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు ,పింఛన్ దారులు పాల్గొన్నారు.

ఆదర్శనీయురాలు కాళికాంబ ప్రభుత్వ విప్ ముదునూరి

నరసాపురం,మేజర్ న్యూస్:నేటి యువతరానికి మాజీ ఎమ్మెల్యే పరకాల కాళికాంబ ఆదర్శనీయురాలు అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక శాసన సభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పరకాల కాళికాంబ సంతాప సభ కార్యక్రమంలో కాళికాంబ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రసాదరాజు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతివంతమైన రాజకీయాలకు పరకాల కాళికాంబ శేషావతారం దంపతులు చిరునామా అన్నారు.మాజీ మంత్రి శేషావతారం నరసాపురం నియోజకవర్గ అభివృద్ధి చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఆయన మరణానంతరం 1981లో జరిగినఉప ఎన్నికల్లో కాళికాంబ ఎమ్మెల్యేగా గెలుపొంది ఎన్నో సేవలు అందించారని అన్నారు. పరకాల శేషవతారం కాలువ నిర్మాణం కాళికంబ హయంలోనే జరిగిందన్నారు. ఆమె ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రసాదరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రి శ్రీ వెంకటరమణ, కేంద్ర పాలక మండలి సభ్యులు పిడి రాజు మున్సిపల్ వైస్ చైర్మన్ కామన నాగిని, ,ఏం సి చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, జెడ్పిటిసిలు బొక్క రాధాకృష్ణ ,తిరుమని బాపూజీ, అంద్ భుజంగరావు, అయిత ధనలక్ష్మి,బర్రె శంకర్,కామన బాల సత్యనారాయణ, షేక్ బుల్లి మస్తాన్, వై కె స్ , పప్పుల రామారావు,పరకాల కుటుంబ సభ్యులు,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లను చైతన్య పరచడమే స్వీప్ లక్ష్యం

- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

భీమవరం, మేజర్ న్యూస్ : స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు ఆర్డీవోలు, ఈఆర్వోలు, వివిధ పరిశ్రమల, కళాశాలల, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో స్వీప్ కార్యక్రమాలు నిర్వహణపై జిల్లా కలెక్టర్ బుధవారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి కళాశాలలో, పరిశ్రమలలో స్వీప్‌పెద్దఎత్తునకార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఇందుకు సంబంధించిన మెటీరియల్ ను అందజేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రతి మున్సిపాలిటీలో, తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల వద్ద హెూర్డింగులను సంక్షిప్త సమాచారంతో ఏర్పాటు చేయాలన్నారు.ఓటర్ల నమోదు పై విద్యార్థులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. దీని కొరకు స్వీప్ కార్యక్రమం ప్రతి కళాశాలలో నిర్వహించాలని, ఎలాంటి రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ గా ఈ కార్యక్రమం జరపాలన్నారు. 17 సంవత్సరాలు నిండిన ప్రోస్పెక్టివ్ ఓటర్లను 18 సంవత్సరాల నిండిన ఓటర్ లను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. వాటర్ గా నమోదు చేసుకునే ప్రక్రియను విద్యార్థికి తెలిజేసి, ఆన్లైన్ లేదా ఆఫ్ లైన్ ద్వారా నమోదు చేయవచ్చని వివరించాలని అన్నారు. ఆప్లైన్ ద్వారా విద్యార్థులు నమోదు చేసుకోవాలిఅనుకుంటే ప్రతి కళాశాలలో అందుకు సంబంధించిన ఫామ్స్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పరిశ్రమలలో తరచూ స్వీప్ కార్యక్రమాలు నిర్వహించి కార్మికులను చైతన్య పరచాలని అన్నారు. పరిశ్రమల్లో క్లబ్ లను ఏర్పాటు చేసి నోడల్ అధికారిని నియమించి వారి ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని వివరించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి, డిఆర్ఓ బి.శివన్నారాయణ రెడ్డి, భీమవరం, నరసాపురం, తాడేపల్లిగూడెం ఆర్డీవోలు బి.శ్రీనివాసులు రాజు,ఎం.అచ్యుత్ అంబరీష్, బి.శ్రీనివాసులు రాజు, డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, డిఎల్‌డిఓ కెసిహెచ్ అప్పారావు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ రంగ సాయి, విష్ణు కళాశాల డిఎన్ఆర్ కళాశాల, ఎస్ఆర్‌కెఆర్ కళాశాలు, పరిశ్రమలకు సంబంధించిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **BODDIPALLI SITAYYA** residing at D.NO.7-99, BOLLETIGUNTA, MATTAPARRU, PODURU MANDAL, W.G Dt, A.P changed my name from **BODDIPALLI JOSEPH** (Old Name) to **BODDIPALLI SITAYYA** (New Name) shall henceforth be known as **BODDIPALLI SITAYYA.**

పేకాట, కోడిపందెలా రాయుళ్లు ముందస్తుగా బైండోవర్

ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు రాబోవు సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని కోడి పందాలు, పేకాట లు లాంటివి జరగకుండా, నివారించు టకు గాను ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా గతంలో పేకాట, కోడి పందేములలో దొరికిన వారిని 40 మందిని బైండోవర్ చేసినట్లు ఎస్సైనంబూరి చంటి బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో అసంఘిక కార్యకపాలకు పాల్పడితే ఎంతటి వారికైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కోడిపందాలు, పేకాట కు సంబంధించిన సమాచారాన్ని ఆగిరిపల్లి ఎస్ఐ ఫోన్ నెంబర్ 9440796444కు అందజేయాలని , సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, గ్రామాలలో యువత కోడిపందాలు , పేకాట వంటి జూదాలకు అలవాటు పడకుండా, సాంప్రదాయ క్రీడలైన షటిల్,వాలీబాల్,కబడ్డీ, క్రికెట్ వాటిలో పాల్గొని, ఆరోగ్యంగా ఉండాలనిఅన్నారు.

కార్యకర్తలకు టిడిపి అండ : 'బొరగం'

టి.నరసాపురం, మేజర్ న్యూస్ : తెలుగు దేశం పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా వుంటుందని పోలవరం నియోజకవర్గం కన్వీనర్ బొరగం శ్రీనివాసులు తెలిపారు. అప్పలరాజుగూడెం గ్రామానికి చెందిన టిడిపి కార్య కర్త కలపాల నాగరాజు ఇటీవల మేజర్ యాక్సిడెంట్ కు గురికావడంతో బుధవారం ఆయన స్వగృహానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి నాగరాజు యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగరాజు కుటుంబానికి అండగా ఉంటామని అధైర్య పడవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పోలవరం నియోజకవర్గం అధ్యక్షులు గన్నిన సురేంద్రనాథ్ చౌదరి, వెలిశెట్టి కాశీ, వెంకటకృష్ణ, ఏల్లిన జగన్, కొప్పర్తి ఆంజనేయులు, కలపాల జార్జి తదితరులు పాల్గొన్నారు.

ఫిష్ రెస్టారెంట్లు, ఫిష్ స్టాల్స్‌తో ఉపాధి అవకాశాలు పొందాలి

యువతి యువకులకు కేంద్ర మంత్రి పర్షోత్తం రూపాలా సూచను

పాలకొల్లు , మేజర్ న్యూస్:మండలం దిగమర్రు ం కొత్తపేట బైపాస్ వద్ద రూ. 20 లక్షలు వ్యయంతో ఏర్పాటు చేసిన ఫిష్ ఆంధ్రా రెస్టారెంటును కేంద్ర మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి పర్షోత్తం రూపాల ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ యువతీ, యువకుల ఉపాధికి కేంద్రం సహకారం ఉటుందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దేశ భవిషత్ యువత చేతుల్లోనే ఉందని ఆర్థికంగా ఎదిగి దేశం అభివృద్ధి, భద్రతపై ఆలోచనలు చెయ్యాలన్నారు. మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రధానిమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసికెళ్లి పరిష్కరించి, జీవనోపాధి మెరుగుపర్చడానికి అన్ని చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి తెలిపారు. అజాదీక అమృత్ మహోత్సవ్ లో భాగంగా సాగర్ పరిక్రమ కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టామన్నారు. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేయడానికి గల అవకాశాలను అంచనా వేసేందుకు తమిళనాడు, గోవా, మహారాష్ట్రలో పర్యటించి 2024 జనవరి 1 వ తేదీ నుండి 6 వ తేదీ వరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో, ఎంఎంఎస్ వై స్కీమ్‌లపై ప్రచారంతో పాటు రైతుల మాదిరిగానే మత్స్యకారులకు కూడా కిసాన్ క్రెడిట్ కార్డులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. యువత పరిశ్రమలు వైపు అడుగులు వెయ్యాలని, ఫిష్ రెస్టారెంట్లు, ఫిష్ స్టాల్సు, తదితర వాటిని ఏర్పాటు చేసుకుని ఆర్దికంగా ఎదగాలని కేంద్ర మత్స్యశాఖ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి పర్షోత్తం రూపాలా అన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను యువత సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలి: జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి...దిగమర్రు ఫిష్ ఆంధ్ర రెస్టారెంటును జిల్లా కలెక్టరు పరిశీలించి, లబ్ధిదారులతో జిల్లా కలెక్టరు మాట్లాడారు. వ్యాపారంగంలో మరింత అభివృద్ధి సాధించి మరో నలుగురికి ఉపాధి కల్పించాలన్నారు. వ్యాపార రంగానికి నాణ్యతా, నమ్మకమే పెట్టుబడి అని దినా దినాభివృద్ధి చెంది ఉపాధి రంగంలో అందరికీ ఆదర్శంగా నిలవాల న్నారు. విద్యా, వైద్యం సక్రమంగా ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమని, తీరప్రాంతం అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలను అమలు చేస్తుందని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లాలో ఏకైక తీర ప్రాంత నరసాపురం, మొగల్తూరు మండలాల్లో సముద్ర తీరం ప్రాంతం నివాసాలు ఉండే మత్స్యకారులు జీవనం విధానం తీర ప్రాంతం పై ఆధారపడి ఉంటుందని ఆమె అన్నారు. అక్కడి మత్స్య సంపదను కొనుగోలు చెయ్యాలని, మత్స్య కారులకు ఉపాధి, భోజన ప్రియులకు మంచి ఆహారం అందించినట్టయితే వ్యాపార అభివృద్ధికి దోహద పడుతుందని ఆమె అన్నారు.ఫిష్ ఆంధ్రా రెస్టారెంటు యూనిట్ రూ.20 లక్షల కాగా, 3 లక్షల పెట్టుబడి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సబ్సిడీ 14 లక్షలు, 3 లక్షలు ఋణంతో ఈ యూనిట్ నెలకొల్పిన కట్టా సౌమిత్ బాబు, కుటుంబ సభ్యులను, ఏర్పాటుకు సహకరించిన అధికారులను జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అభినందించారు.

ముందుగా కేంద్ర మత్స్యశాఖ, పశుసంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి పర్షోత్తం రూపాలాకు పాలకొల్లు మండలం కొత్త పేటలో పూల బోకేలు అందించి ఘనస్వాగతం పలికిన అధికారులు, నాయకులు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్చి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), మాజీ డిసియంయస్ చైర్మన్ యడ్ల తాతాజీ, జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్ వియస్ వి ప్రసాదు, తహశీల్దారు సి హెచ్ పెద్దిరాజు, యంపిడివో సంగాని వెంకటేశ్వర రావు, మండల మత్స్యశాఖ అధికారులు యల్ యల్ యన్ రాజు, ఎడి ఏడుకొండలు,గ్రామ సర్పంచి కవురు భారతి,లబ్ధి దారులు కట్టా సౌమిత్ బాబు వారి కుటుంబ సభ్యులు, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీలలో విజేతలుగా నిలిచిన శ్రీ చైతన్య విద్యార్థులు

భీమడోలు,మేజర్‌న్యూస్.: మారుతున్న ఆహారపు అలవాట్ల కారణంగా డయాబెటిక్ వ్యాధి వేగంగా విస్తరిస్తుందని, దీని పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని భీమడోలు శ్రీ చైతన్య విద్యాసంస్థల ప్రిన్సిపాల్ డి. సోహిని కోరారు. విజయవాడకు చెందిన విజిఆర్ డయాబెటిక్ కేంద్రం వారు చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాఠశాల విద్యార్థులకు డయాబెటిక్ వ్యాధిపై రాష్ట్రస్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. దీనిలో పాల్గొన్న భీమడోలు పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ ,ద్వితీయ ,తృతీయ స్థానాలను దక్కించుకున్నారు .బహుమతులను సాధించారు. భీమడోలు పాఠశాల ఆవరణలో. బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులతో పాటు, కన్సోలేషన్ బహుమతులను పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్ల ప్రధానం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చైతన్య విద్యాసంస్థల ఆర్ ఐ సిహెచ్ ఉదయభాస్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భీమడోలు పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులకు డయాబెటిక్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. దాని లక్షణాలు ,విస్తరణ, నివారణ గురించి అంశాల వారీగా వివరించారు. విద్యార్థులు ప్రస్తుతం నిర్వహించిన సదస్సు ద్వారా పొందిన విజ్ఞానాన్ని తమ కుటుంబ సభ్యులకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల అకాడమిక్ డీన్ వి భార్గవ కిరణ్ ఎ.ఓ. ముఖేష్ బాబు పాల్గొన్నారు.

సాధారణ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- 8 లోగా పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు పూర్తి చేయాలి
- ఆడుదాం ఆంధ్రా పోటీలు నిర్దేశించిన సమయంలోగా నిర్వహించాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశం

ఏలూరు, మేజర్ న్యూస్ : రానున్న సాధారణ ఎన్నికలకు సంబంధించి ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం సాయంత్రం జిల్లా స్థాయి అధికారులతో కలిసి మండల అధికారులు, ఎన్నికల అధికారులతో ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ, ఆడుదాం ఆంధ్ర,ఆరోగ్యశ్రీ, ప్రాధాన్యతా భవనాల నిర్మాణం, నాడు-నేడు పనులు, స్పందన దరఖాస్తుల పరిష్కారం, తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న దృష్ట్యా సంబంధిత శాఖల అధికారులందరూ ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలన్నారు. ఓటర్ల జాబితా స్వచీకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో అందిన ఫారం-6, 7, 8 దరఖాస్తులు 7 వేల 800 వరకు ఉన్నాయని, వాటిని నిర్దేశించిన సమయంలోగా ఎటువంటి పొరపాటు లేకుండా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ బూత్ స్థాయి అధికారుల వద్ద పెండింగ్ లో ఉన్న 2323 దరఖాస్తులను ఈనెల 4వ తేదీ నాటికి సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు పంపించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్లలో చేపట్టవలసిన విద్యుత్ సౌకర్యం, ఇంటర్నెట్ సౌకర్యం, టాయిలెట్స్, విభిన్న ప్రతిభావంతులకు ర్యాంపుల నిర్మాణం, వంటి ప్రాథమిక కనీస సౌకర్యాల వివరాలను ఆన్లైన్ లో పొందుపరచి, పనులను ఈనెల 8వ తేదీ లోగా పూర్తి చేయాలన్నారు.ఆడుదాం ఆంధ్రా పోటీలను నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం నిర్వహించాలన్నారు. స్పందన దరఖాస్తులపై సమీక్షిస్తూ ప్రజల నుండి అందిన దరఖాస్తులను రీఓపెన్ కాకుండా సంతృప్తికర స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి, డిఆర్ఓ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా పంచాయతీ అధికారి తూతిక విశ్వనాధ్ శ్రీనివాస్, డి ఎం హెచ్ ఓ డా. నాగేశ్వరరావు, డి సి హెచ్ ఎస్., పాల్ సతీష్, జిల్లా పౌర సరఫరాల అధికారి సూర్యనారాయణ రాజు, ప్రభృతులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ , కౌంటింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఏలూరు, మేజర్ న్యూస్ : రాబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఏలూరు జిల్లాలో ఎన్నికల నిర్వహణ ఏర్పాట్ల ముందస్తు పరిశీలనలో భాగంగా సంబంధిత ఏర్పాట్లను బుధవారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ పరిశీలించారు. ఇందులో భాగంగా బుధవారం సాయంత్రం స్థానిక సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలను జిల్లా ఎస్పీ డి. మేరీ ప్రశాంతితో కలిసి జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, పరిశీలించారు. ప్రతి సార్వత్రిక ఎన్నికల సందర్భంలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రంగా ఏలూరు సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజిలో నిర్వహించడం జరుగుతూ వస్తుంది. ఈ నేపథ్యంలో రానున్న 2024 సంవత్సరం సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలోని ఒక పార్లమెంట్ , 7 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు, ఈవిఎంలు భద్రపరచు స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ గదులు, రిసెప్షన్స్, పోస్టల్ బ్యాలెట్స్, సపరేట్ కౌంటింగ్ గదులు, బస్ పార్కింగ్ లు, ఎన్నికల అబ్జర్వర్ల వేచివుండు ప్రత్యేక రూంలు, కౌంటింగ్ కేంద్రానికి ఇన్-అవుట్ మార్గాలు, సైన్ బోర్డులు ఏర్పాటు, పోలీస్ సిబ్బంది వేచివుండు ప్రదేశం, తదితర అంశాలపై పరిశీలన చేశారు. ఈ పరిశీలనలో జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, ఏలూరు ఆర్డిఓ ఎన్ ఎస్ కె. ఖాజావలి, డిఎస్పీ శ్రీనివాస్, తహశీల్దారు బి. సోమశేఖర్,డిఐసి రమణ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర, కాలేజి ప్రిన్సిపాల్, రెవిన్యూ సిబ్బంది, సర్వేర్లు తదితరులు పాల్గొన్నారు.

అందరూ ఆరోగ్యంగా ఉండాలి

కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు

నరసాపురం,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, దీనిలో భాగంగానే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం స్థానిక స్కావెంజర్స్ కాలనీ ఆరోగ్య కేంద్రం వద్ద జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. 28, 29వార్డులలోఇంటింటికి సర్వే చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించడంతోపాటు అవసరమైన టెస్టులు, మందులు ఉచితంగా అందించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ప్రసాద్, డాక్టర్ సోనియా, సత్య భూషణ్, ఫణీంద్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. కౌన్సిలర్లు సిర్రాకాంతమ్మ, కొడమంచిలి పెంటయ్య ఏ ఎన్ ఎంలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పెన్షన్ కానుకను పంపిణీ చేసిన వైసిపి ఇన్చార్జ్ గుడాల గోపి

పాలకొల్లు,మేజర్ న్యూస్ :వైఎస్సార్ పెన్షన్ కానుక ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిఇక నుంచి 2750 వున్న పెన్షన్ 3000 చేసి పాలకొల్లు పట్టణం బంగారు చెరువుగట్టులో పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు చేతులమీదుగా అంద చేశారు ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంస్ చైర్మన్ యాడ్ల తాతాజీ , మాజీ ఏఎంసి చైర్మన్ సాల నరసయ్య గారు పాలకొల్లు టౌన్ జేసీఎస్ కన్వీనర్ మోర్త గిరీష్ , సోషల్ మీడియా కన్వీనర్ కెల్లా దుర్గారావు, జిల్లా యువజన విభాగం జనరల్ సెక్రెటరీ పేచ్చేటి కృష్ణాజి,వార్డ్ ఇంచార్చులు బండి రమేష్,దొమ్మేటి వెంకట్రావు, దుర్గారావు,సాలమనే రాజు, యడ్ల సత్యనారాయణ , తలువురి భుజంగరావ,జోగాడా ఉమామహేశ్వర రావు నక్క చిరంగిన దాస్,ఎదమే ఆదిలక్ష్మి, చెన్ను విజయ్,శిడగంరమణ, గృహశారదులువాలంటరీస్ వైసీపీముఖ్యనాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక జివిఎస్‌విఆర్‌యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల యందు జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే జన్మదినన్ని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటారని. ఆనాటి సమాజంలో మహిళా విద్య పట్ల వ్యతిరేకత ఉన్న కాలంలో తొలి భారతీయ మహిళ ఉపాధ్యాయులుగా ఎదిగిన గొప్ప మహిళని. ఈమె సంఘసంస్కర్త. హరిజన విద్యకు కృషి చేసిన జ్యోతిరావు పూలే యొక్క భార్యని. భర్తనే ఆదర్శంగా తీసుకుని మహిళలకు పురుషులతో సమానంగా విద్యా అవకాశాలు కల్పించడానికి కృషి చేశారని. అనారోగ్యంతో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులకు సేవ చేసిన గొప్ప మహిళ. భయంకరమైన ప్లేగు వ్యాధికి తో బాధపడుతున్న వారికి సేవ చేస్తూనే మరణించింది అని. ప్రతి ఒక్క విద్యార్థులు విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని. అనంతరం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. విద్యార్థిని విద్యార్థులకు చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేయడమైనది.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా చింతమనేని పుట్టినరోజు వేడుకలు

పెదవేగి మేజర్ న్యూస్: దెందులూరు మాజీ ఎంఎల్ఏ చింతమనేని ప్రభాకర్ జన్మ దిన వేడుకలు బుదవారం దుగ్గిరాలలో ఘనంగా జరిగాయి.ఈ వేడుకలకు దెందులూరు నియోజక వర్గ నలు మూలల నుండి వచ్చిన తెలుగు తమ్ముళ్లు, అభిమానులతో దుగ్గిరాలలో చింతమనేని నివాస ప్రాంగణమంతా దద్దరిల్లింది.చింతమనేనికి శుభాకాక్షలు తెలిపేందుకు అభిమానులు బారులు తీరారు. తమ అభిమాన మాస్ లీడర్ చింతమనేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన టిడిపి శ్రేణులతో దుగ్గిరాల పుర వీధులన్నీ పసుపు మాయమయ్యాయి .తనకు శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన అభిమానులకు .నాయకులకు,కార్యకర్తలకు.చింతమనేని సైనికులకు ఆకాశమంత పందిళ్లు వేసి భారీ ఏర్పాట్లతో అన్నిరకాల వంటకాలలోవిందు ఎర్పాటు చేశారు.ఈ వేడుకలలో కొంత మంది తెలుగు యువత బైక్‌లతో విన్యాసాలు చేసి చింతమ నేని పట్ల తమ అభిమానాన్ని చాటుకున్నారు.

12 వరకు ఓటర్ల జాబితా అభ్యర్థనలు స్వీకరణ

- 22న స్పెషల్ సమ్మరీ రివిజన్
- 2024 తుది జాబితా విడుదల

ఏలూరు, మేజర్ న్యూస్ : భారత ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితా విడుదల గడువు పొడిగించినందున జనవరి 12వ తేదీ వరకు ఓటర్ల నమోదుకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలకు సంబంధించిన అర్జీలను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. జిల్లాలో స్వచ్ఛమైన, స్పష్టమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు రాజకీయ పక్షాలు సహకరించాలన్నారు. బుధవారం స్పెషల్ సమ్మరీ రివిజన్-2024, ఇతర ఎన్నికల అంశాలపై రాజకీయ పక్షాల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ తో సహా పలు రాష్ట్రాలకు ఓటర్ల ప్రత్యేక తుది జాబితా తేదిని కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించిందన్నారు.స్పెషల్ సమ్మరీ రివిజన్ ను 2024 తుది జాబితా జనవరి 5వ తేదీకి బదులుగా జనవరి 22న విడదుల చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు. ఈ మేరకు జనవరి 12వ తేదీ వరకు ఓటర్ల నమోదు, అభ్యంతరాల స్వీకరణ చేపట్టాలన్నారు. డిశంబరు 9 తర్వాత అందిన ప్రతి క్లెయిమ్ ను నిర్ణీత గడువులో పరిష్కరించాలన్నారు. 17-18 సంవత్సరాలు వయస్సు కలిగిన వారిని ప్రోస్పెక్ట్ ఓటర్లుగా నమోదు చేసుకొని వారికి జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబరు 1 నాటికి 18 ఏళ్లు నిండినవారిని ఓటర్ల జాబితాలో నమోదుచేయడం జరుగుతుందన్నారు. సుమారు 25 వేల మంది యువత అక్టోబరు 27వ తేదీ నాటికి ఓటుహక్కుకు నమోదు చేసుకున్నారన్నారు. జిల్లాలో 2024 జనవరి 2వ తేదీ నాటికి 16,23,530 మంది ఓటర్లుగా నమోదై యున్నారన్నారు. జిల్లాలో ఇంతవరకు 7,787 ధరఖాస్తులు పెండింగ్ లో ఉండగా వాటిలో ఫారం-6 కింద 2028 ,ఫారం-7 కింద 3086, ఫారం-8 కింది 2673 ధరఖాస్తులు ఉన్నాయన్నారు. ఇవిఅన్నీకూడా డిశంబరు 9వ తేదీ తర్వాత వచ్చినవే నన్నారు. ఆన్ లైన్లో కూడా విద్యార్థులు ఓటరు నమోదుకు ధరఖాస్తు చేసుకున్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎం. వెంకటేశ్వర్లు, రాజకీయ పక్షాల ప్రతినిధులు సిర్రా భరత్(బిఎస్పీ), నెరుసు నెలరాజు(బిజెపి), ఎస్ బి ప్రసాద్(కాంగ్రేస్), ఎం. ధశరధకుమార్(ఆమ్ ఆద్మీ పార్టీ), పాలి ప్రసాద్ (తెలుగుదేశం) , కలెక్టరేట్ ఏఓ రమాదేవి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్న దొర, పాల్గొన్నారు.

ఎం.ఎల్.ఎస్ పాయింట్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జెసి

- రికార్డులు సరిగా లేవని, పనితీరు మెరుగుపరచుకోకపోతే ఉపేక్షించేది లేదని హెచ్చరిక

ఏలూరు, మేజర్ న్యూస్ :ఏలూరు లోని సివిల్ సప్లయి గోడౌన్ (యం ఎల్ ఎస్)ను బుధవారం జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి ఆకస్మిక తనిఖీ చేశారు.గోడౌన్ లో గల రికార్డులను పరిశీలించి ప్రతి నెల ఒకటవ తేది లోపుగా ఏలూరు ఎం.ఎల్.ఎస్ పాయింట్ పరిధిలో గల అన్ని రేషన్ షాపులకు బియ్యం, కందిపప్పు, షుగర్, అంగన్వాడీ సరుకులు ,యం డి యం సరుకులు వగైరా నిత్యావసర సరుకులు త్వరితగతిన సప్లయి చేయవలసినదిగా ఎం.ఎల్.ఎస్ పాయింట్ ఇన్ చార్జి ఆదేశాలు జారీ చేశారు.ఎం.ఎల్.ఎస్ పాయింట్ వద్ద నున్న స్టీజి-1 లారీలను ని పరిశీలించి సరుకులను వెంటనే దిగుమతిచేసుకొని ఆన్ లైన్ రికార్డు నందు నమోదు చేయలని ఎం.ఎల్.ఎస్ పాయింట్ ఇన్ చార్జి ను ఆదేశించారు. టేక్ హెూం రేషన్ సరుకులు రవాణా గురించి సివిల్ సప్లయి జిల్లా మేనేజర్ వారినిఅడిగి తెలుసుకున్నారు. అనంతరం రేషన్ షాప్ కు రవాణా అయిన టేక్ హెూం రేషన్ సరుకులు అన్ని యం డి యు వాహనాల ద్వారా అన్ని అంగన్వాడీ సెంటర్లకు వెళ్ళేటట్లు చూడాలని,తదుపరి ఇన్ చార్జి వేలిముద్ర తీసుకొని వారికి డెలివరి చేయవలెనని జిల్లా పౌర సరఫరాల అధికారినీ ఆదేశించారు.ఎం.ఎల్.ఎస్ పాయింట్ నందు పనిచేయుచున్న హమాలీలతో మాట్లాడి వారి హాజరు పట్టికపరిశీలించారు.

వారికీ ప్రభుత్వం నుండి రావలసిన ఎగుమతి దిగుమతి ఖర్చులు సక్రమముగాఅందుచున్నవా అని వివరములు అడిగితెలుసుకున్నారు. వారికీ ఇతర సదుపాయములుఅందుతున్నావా అని విచారణ చేశారు.మండల స్టాక్ పాయింట్ నందు పనిచేయుచున్న గోడౌన్ ఇన్ చార్జి, డేటా ఎంట్రీ ఆపరేటర్‌వారిని గోడౌన్ నిర్వహణ గురించి విచారించి రికార్డులను పరిశీలించిన పిదప, సంతృప్తికరముగా లేదనివారి పని తీరు మెరుగు పరచు కొవాలని ,లేనిచో ఉపేక్షించిది లేదని స్పష్టం చేశారు.ఎప్పటి కప్పుడు అన్ని రికార్డులను బౌతిక, ఆన్ లైన్ అప్ డేట్ చేయాలని ఆదేశించారు.ఈ ఆకస్మిక తనిఖీ లో సివిల్ సప్లయిస్ జిల్లామేనేజర్ మంజుభార్గవి, సివిల్‌సప్లయి డిపార్టుమెంటు జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.ఎస్.ఎస్. సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు సమ్మెను విరమించాలి

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

భీమవరం, మేజర్ న్యూస్ : నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకుల డిమాండ్లపై అంగన్వాడీ ప్రతినిధులతో మంత్రుల బృందం, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇతర ముఖ్య అధికారులు వివిధ స్థాయిలలో ప్రభుత్వం పలు దఫాలుగా చర్చలు చేసి వారి డిమాండ్లపై సానుకూలంగా స్పందించడంతో పాటు, ఇప్పటికే కొన్ని డిమాండ్లకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసి పరిష్కరించడం జరిగిందని సమ్మె విరమించి విధుల్లో చేరాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ప్రభుత్వం తరపున విజ్ఞప్తి చేశారు. బుధవారం కలెక్టర్ భీమవరంలో మీడియాకొక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న అద్దెలు, కూరగాయల పోపు దినుసులు, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ ఖర్చులు, నిర్వహణ ఛార్జీలు విడుదల చెయ్యడం జరిగిందన్నారు. అంగన్వాడీ హెల్పర్ లు, అంగన్వాడీ వర్కర్ ల పదోన్నతి కల్పించేందుకు వయోపరిమితిని పెంపు, టి.ఏ., డి.ఏలు, గరిష్ట వయోపరిమితిని 62 సంవత్సరాలుగా పెంపు, సేవా ముగింపు ప్రయోజనం రూ.10 వేలు నుండి రూ.40 వేలుకు పెంపు ఉత్తర్వులు జార

నాదెండ్ల సమక్షంలో జనసేనలో చేరిక

నర్సాపురం రూరల్,మేజర్న్యూస్:జనసేన పార్టీ సిద్ధాంతాలకు,పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై నరసాపురానికి చెందిన పెమ్మాడి సుధాకర్ విజయవాడ నోవోటెల్ లో జరిగిన సమావేశంలో బుధవారం జనసేన పార్టీలో చేరారు. వైయస్సార్ పార్టీలో పని చేస్తూ ఇటీవల వ్యక్తిగత కారణాలతో ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కాగానరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి బొమ్మిడి నాయకర్ జిల్లా అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు(చినబాబు) ల ఆధ్వర్యంలో జనసేన పార్టీ కండువా కప్పుకున్నారు. ఆ పార్టీ పొలిటికల్ అఫైర్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆకన చంద్రశేఖర్, తోట నాని, పెమ్మాడి కిరణ్, ఇంటి మురళి పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే కాళికాంబ మృతి

నర్సాపురం,మేజర్ న్యూస్: మాజీ ఎమ్మెల్యే పరకాల కాలికాంబ (93) బుధవారం ఉదయం హైదరాబాదులో మృతి చెందారు. కాళికాంబ భర్త శేషావతారం రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగారు. అనంతరం 1981లో జరిగిన ఉప ఎన్నికలో ఆమె ఎమ్మెల్యేగా గెలుపొందారు. వీరికి ఇద్దరు కుమారులు కుమార్తెలు కలరు. కుమారుడు పరకాల ప్రభాకర్ గత ప్రభుత్వ హయాంలో సలహాదారుగా పనిచేశారు. కోడలు నిర్మలా సీతారామన్ కేంద్ర ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరించడంతోపాటు, ఆర్థిక మంత్రిగా పనిచేస్తున్నారు. కాళికాంబ అత్యక్రియలు బుధవారం సాయంత్రం హైదరాబాదులో నిర్వహించారు. ఆమె మృతి పట్ల నరసాపురానికి చెందిన పలువురు రాజకీయ ప్రముఖులు, మేధావులు సంతాపం తెలిపారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె శిబిరాన్ని ప్రారంభించిన 'బండి'

ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్, మేజర్ న్యూస్:రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీ మేరకు ఔట్సోర్సింగ్ ,కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఏ ఐ టి యు సి నాయకత్వంలో మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఏలూరులో నగరపాలక సంస్థ లో పని చేస్తున్న పబ్లిక్ హెల్త్ ఔట్సోర్సింగ్ కార్మికులు బుధవారం నుండి సమ్మెలోకి వెళ్లారు.
సమ్మె సందర్భంగా నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏర్పాటుచేసిన నిరవధిక సమ్మె శిబిరాన్ని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. సమ్మె శిబిరంలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి ఏఐటీయూసీ ఏలూరు జిల్లా గౌరవ అధ్యక్షులు కె.కృష్ణమాచార్యులు జిల్లా అధ్యక్షులు రెడ్డి. శ్రీనివాస్ డాంగే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ముందు పాదయాత్ర సందర్భంగా తమ పార్టీ అధికారంలోకి వస్తే మున్సిపాలిటీ లలో పని చేస్తున్న అవుట్సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగ సిబ్బందిని కార్మికుల్ని పర్మినెంట్ చేస్తానని హామీ ఇచ్చి నాలుగు సంవత్సరాల తొమ్మిది మాసాలు పూర్తయిన అమలు చేయలేదని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న పురపాలక సంఘాలలో నగరపాలక సంస్థలలో నగర పంచాయతీలలో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్, కాంటాక్ట్స్ కార్మికులను తక్షణమే పర్మినెంట్ చేయాలని వారు డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం కానిపక్షంలో కనీస వేతనం నెలకి 26 వేల రూపాయలు చెల్లించాలని వారు కోరారు. రెగ్యులర్ కార్మికులకు, ఉద్యోగ సిబ్బందికి చెల్లించవలసిన సరెండర్ లీవ్ ఎన్కాష్మెంట్ బకాయిలు తక్షణమే చెల్లించాలని జిపిఎఫ్ ఖాతాలు తెరవాలని అలాగే టైం స్కేల్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేయాలని తదితర సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టి సమ్మెను నివారించాలని వారు విజ్ఞప్తి చేశారు. సమ్మె శిబిరం ను ప్రారంభించిన బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ఏఐటీయూసీ ఆదేశాల మేరకు సమ్మెను కొనసాగించాలని సమ్మె పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం పురపాలక శాఖ రాష్ట్ర అధికారులు ముందుకు రాకపోతే సమ్మెను ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఏఐటీయూసీ ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల తొమ్మిది మాసాలుగా మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వివిధ రూపాలలో ఆందోళనలు ఉద్యమాలు తో రాష్ట్ర ప్రభుత్వానికి డిఎంఏ అధికారులకు వినతులు సమర్పించిన ప్రభుత్వ స్పందించలేదని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పోలా భాస్కర రావు గేదెల నాగేశ్వరరావు ఎలాగాడ శివకుమార్ మాడుగుల జగదీష్ వంశీ బంగారు అంకమ్మ ఉమా అంతరాజు లీల కుమార్ అశోక్ మోజస్ కిరణ్ తదితరులు నాయకత్వం వహించారు.

సంక్రాంతి సంబరాలకు ఏర్పాట్లు 15వ తేదిన నిత్య కళ్యాణం అద్భుత సేవలో రద్దు

ద్వారకతిరుమల, మేజర్ న్యూస్: చిన్న వెంకన్న ఆలయంలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని ది 14:1:2024 నుండి 16:1:2024 వరకు సంక్రాంతి సంబరాలు ఆలయ తూర్పు జంట గోపురాల వద్ద గల ఖాళీ స్థలం నందు కోలాటాలు, భజనలు, నృత్యాలు, హరిదాసులు, బుడబుక్కలు, వేషధారణలతో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. ది 15:1:2024 సంక్రాంతి సందర్భంగా నిత్యార్జిత కల్యాణాలు అర్జిత సేవలు జరుపబడవని ఆలయ వర్గాలు తెలిపాయి.

16:1: 2024 మధ్యాహ్నం స్వామివారు నుండి గజలక్ష్మి, అశ్వము, వృషభములు, కోలాటా నృత్యాలు, మరియు వివిధరకాల మేళ తాళాలు చిత్రవిచిత్ర వేషాలతో అంగరంగ వైభవముగా దొరసానిపాడు గ్రామమునకు బయలుదేరి గ్రామంలోని కనుము మండపము వద్ద ఉత్సవము నిర్వహించబడునని కావున భక్తులు విచ్చేసి శ్రీ స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు.

వన్ స్టాప్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా జడ్జి

ఏలూరు, మేజర్న్యూస్ : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్నప్రసాద్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణమునందు ఉన్న వన్ స్టాప్ సెంటర్ ను సందర్శించారు. బుధవారం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ వన్ స్టాప్ సెంటర్ పనితీరు, రికార్డుల నిర్వహణ, కక్షిదారులకు నిర్వహిస్తున్న కౌన్సెలింగ్ పైన వివరాలు అడిగి తెలుసుకున్నారు.అలాగే బాధితులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా తరలిస్తున్న వ్యక్తిపై కేసు

టి.నరసాపురం,మేజర్న్యూస్ :అక్రమంగానాటుసారాయి తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసి నట్లు ఎస్బి సురేంద్ర కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం కామవరపుకోట మండలం జీలకర్ర గూడెం గ్రామానికి చెందిన వ్యక్తి అక్రమంగా తెలంగాణ రాష్ట్రానికి నాటుసార తరలివస్తున్నారనే సమాచారంతో బుధవారం తన సిబ్బందితో టినరసాపురం మండలం మర్రిగూడెం పంచాయతీలోని లంకాలపల్లి చెక్ పోస్టు వద్ద దాడి చేసి రెండు లీటర్లు నాటుసార స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

దివ్యాంగ విద్యార్థినికి మానవత ఆర్థిక సహకారం

కొయ్యలగూడెం,మేజర్ న్యూస్: వికలాంగ విద్యార్థినికి కాలు శాస్త్ర చికిత్స నిమిత్తం కొయ్యలగూడెం మండల మానవతా శాఖ సభ్యులు 5,500 రూపాయల నగదును అందజేశారు. కొయ్యలగూడెం పట్టణంలో ఉన్న బధిరుల వికలాంగుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న కంఠం శెట్టి దేవి నాగ చరణీక కు కాలికి శాస్త్ర చికిత్స చేయాలని వైద్యులు తెలపడంతో విషయం తెలుసుకున్న మానవత శాఖ సభ్యులు 5,500 రూపాయలను చిన్నారికి అందజేశారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి స్వచ్ఛంద సేవా సంస్థల వారు ముందుకు రావాలని సంఘ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా అధ్యక్షులు బొమ్మ మోహన్, సెక్రెటరీ సిద్ధార్థ,ఎం.రామకృష్ణ,టి.శ్రీనివాస్,బి.త్రిమూర్తులు, ఎం.వెంకటేశ్వ రరావు, చంటి, బాబి,కన్నయ్య, విఎస్ఎన్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

మనసున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్

వైసిపి నియోజకవర్గ ఇన్చార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి బాలరాజు

బుట్టాయిగూడెం, మేజర్ న్యూస్ : బుట్టాయిగూడెం మండలంలో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు తో కలిసి బుధవారం వైయస్సార్ పెన్షన్ల పంపిణి కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గం వైయస్సార్సీపి ఇంచార్జ్ తెల్లం రాజ్యలక్ష్మి పాల్గొన్నారు. వైసిపి ఇన్చార్జిగా ప్రకటించిన తర్వాత తొలిసారిగా పాల్గొన్న కార్యక్రమంలోరాజ్యలక్ష్మి మాట్లాడుతూ దశ లా వారీగా పెన్షన్ ను 3000 వేలు చేస్తాను అని అవ్వ తాతలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మనసున్న ముఖ్య మంత్రి జగన్ మోహన్ రెడ్డి అని కొనియాడారు.4సార్లు నాకు తోడుగా నిలిచిన పోలవరం నియోజకవర్గం ప్రజలకు తెల్లం బాల రాజు కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గం ఇంచార్జ్‌గా నియమి తులైన నా సతీమణి తెల్లం రాజ్యలక్ష్మిని వచ్చే ఎన్నికలలో ఆశీర్వదిం చాలని పోలవరం నియోజకవర్గం ప్రజలను ఎమ్మెల్యే తెల్లం బాలరాజు కోరారు.

అన్ని హామీలు నెరవేర్చిన సీఎం జగన్

పాలకోడేరు, మేజర్ న్యూస్, మాట ఇచ్చిన ప్రకారం అన్ని హామీలను నెరవేర్చిన వ్యక్తి వై యస్ జగన్ మోహన్ రెడ్డి అని ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణ రాజు (చంటిరాజు) అన్నారు. పాలకోడేరు మండల పరిషత్ కార్యాలయంలో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో ఎంపీపీ చంటిరాజు చేతుల మీదుగా పింఛన్లు అందిం చారు. పింఛన్ అందుకున్న పలువురు లబ్ధిదారులు జగన్ ప్రభుత్వా నికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మాట ఇస్తే ఖచ్చితంగా నిలబెట్టుకునే ఒకే ఒక్క ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. పాలకోడేరు మండలంలో కొత్తగా 202 పెన్షన్లు మంజూరయ్యాయి అన్నారు. మండలంలో మొత్తం పింఛన్ల సంఖ్య 9,478 కి చేరిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నాగేంద్ర కుమార్, మండల సర్పంచుల సంఘం కార్యదర్శి బొల్లా శ్రీనివాస్, ఉప ఎంపీపీ ఆదాడ లక్ష్మీ తులసి, ఎంపీటీసీ లు పాల జ్యోతి, బొల్లం గాంధీ, సర్పంచులు ఇంజేటి మరియమ్మ, సిహెచ్ వెంకటనారాయణ, కడలి నాగేశ్వరి, చిల్లా అనూష, నాయకులు సుబ్రహ్మణ్యం, తోకల సాల్మన్ రాజు, దెందుకూరి వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

పరకాల కుటుంబీకులు విలువలు కలిగిన వ్యక్తులు

మాజీ మంత్రి కొత్తపల్లి,బండారు

నరసాపురం,మేజర్న్యూస్ : పరకాల శేషావతారం కుటుంబీకులు విలువలు కలిగిన వ్యక్తులను మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు అన్నారు. మాజీ ఎమ్మెల్యే పరకాల కాలికాంబ సంతాప సభ తెలగ కళ్యాణ మండపం లో అఖిలపక్షం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సభలో కొత్తపల్లి మాట్లాడుతూ ఒకే కుటుంబం నుండి ఉన్నత పదవులు పొందటం అందరికీ సాధ్యం కాదన్నారు. పరకాల శేషవతారం రాష్ట్ర మంత్రిగాను, ఆయన భార్య ఎమ్మెల్యే గా, కుమారుడు ప్రభాకర్ ప్రభుత్వ సలహాదారుగా పనిచేశారన్నారు. ప్రభాకర్ భార్య నిర్మలా సీతారామన్ కేంద్ర ఆర్థిక మంత్రిగా కొనసాగుతున్నారని కొత్తపల్లి అన్నారు. మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ ఎన్ని పదవులు చేసినప్పటికీ మామూలు వ్యక్తులుగానే ఆ కుటుంబీకులు జీవనం కొనసాగిస్తారని, హంగు ఆర్భాటాలు లేకుండా ఉండటంవల్ల ప్రజా మన్ననలు పొందుతున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, నెక్కంటి సుబ్బారావు, డాక్టర్ చిన్నమిల్లి సత్యనారాయణ రావు, కౌన్సిలర్ కోటిపల్లి సురేష్, కలవకొలను నాగతులసీరావు, వైస్ చైర్మెన్ కొత్తపల్లి నాని,పోలిశెట్టి సూరిబాబు, దాసరి శ్రీనివాస్, దొండపాటి స్వాములు, చల్ల దానయ్య నాయుడు, తమ్మిశెట్టి బాబ్జి త దితరులు పాల్గొన్నారు. అనంతరంకాళికాంబ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

ఓటర్ల తుది జాబితా తయారీపై సమీక్ష సమావేశంలో పాల్గొన్న రిటర్నింగ్ అధికారి

భీమడోలు,మేజర్న్యూస్ : ఓటర్ల తుది జాబితా ను పారదర్శకంగా తయారు చేసేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఉంగుటూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు ఏలూరు ఆర్డీవో ఖాజావలీ కోరారు. ఈ మేరకు భీమడోలు తహసిల్దార్ కార్యాలయం లో ఓటర్ల జాబితా తయారిపై నియోజకవర్గ స్థాయిలోని వివిధ రాజకీయ పార్టీల తో బుధవారం సమీక్షా6 సమావేశాన్ని ఆదివారం ఆర్డీవో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు వచ్చినప్పుడు ఏడు రోజుల వ్యవధిలో తర్వాత వివిధ విభాగాల ద్వారా క్షేత్రస్థాయి లో విచారణ చేసి అభ్యంతరాలపై తుది నిర్ణయం తీసుకుంటారన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 23వ తర్వాత నియోజకవర్గ పరిధిలో 16 వేల అభ్యంతరాలు రాగా విచారణ అనంతరం సమస్యను పరిష్కరించామన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఓటర్ల జాబితా మేరకు 214 పోలింగ్ కేంద్రాల్లో ఓటు హక్కు ను వినియోగించుకునేందుకు నియమించినందుకు 2.03 లక్షలు ఓటర్ల జాబితా తయారైందన్నారు ఇదే క్రమంలో పోలింగ్ బూత్ల వద్ద కనీస సౌకర్యాల ఏర్పాటు,ఇతరఅంశాలగురించి సమీక్షలో చర్చించామన్నారు .కొన్ని మండలాల్లో ఓటర్ల సంఖ్య తగ్గిననేపథ్యంలో ఎలక్ట్రోల్ పాపులేషన్ ద్వారా ఓటర్ల జాబితా ను సిద్ధం చేసామన్నారు. దీనికి ఎన్నికల సంఘం అంగీకరించిందన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న ఓటర్ల తుది జాబితా పై సమీక్షా సమావేశాన్ని అన్ని ప్రాంతంలో గల రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందుబాటులో ఉండేందుకు నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల్లో వారంకు ఒక మండలంలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రతినిధి మాట్లాడుతూ నిడమర్రు ,గణపవరం మండలాలలో పోలింగ్ బూత్ ల వరుస సంఖ్యా క్రమం సక్రమంగా లేదన్నారు .వైసిపి ప్రతినిధులు మాట్లాడుతూ ,తెలంగాణలో ఓటు హక్కును వినియోగించుకున్న వారు రానున్న ఎన్నికల్లో తమ ఓటు హక్కును మన రాష్ట్రంలోవినియోగించుకునేందుకు అనుమతించరాదని కోరారు.కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన తహసీల్దార్లు,ఇతర అధికారులు ,బిఎల్వోలు పాల్గొన్నారు.

పారపాట్లకు తావులేని విధంగా టి.పి.గూడెం అర్బన్ రీ సర్వే పూర్తి

– జెసి ఎస్.రామ్ సుందర్ రెడ్డి

భీమవరం, మేజర్న్యూస్ : దేశంలోనే పైలట్ ప్రాజెక్టు తాడేపల్లిగూడెం అర్బన్ రీ సర్వే ఆదర్శంగా నిలవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా జాయింటు కలెక్టర్ ఛాంబరులో తాడేపల్లిగూడెం అర్బన్ రీసర్వేపై ఆర్డీఓ కె.చెన్నయ్య, సంబంధిత అధికారులతో జిల్లా జాయింట్ కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ దేశంలోనే పైలట్ ప్రాజెక్టు క్రింద తాడేపల్లిగూడెం అర్బన్ రీ సర్వే ఆదర్శంగా నిలవాలని, 18 నెలలు క్రితం ప్రారంభించిన పట్టణ రీ సర్వే సంక్రాంతి నాటికి పూర్తి చేయాలన్నారు. 13 నోటిఫికేషన్ జారీ చేయడానికి ముందుగా ప్రభుత్వ భూమి, ప్రైవేటు భూమి, అక్రమణలు, భూ విస్తీర్ణాలపై పట్టణ మ్యాపులను పరిశీలించి, వార్డుల వారీగా జిల్లా జాయింటు కలెక్టరు సమీక్షించారు. రైతులకు, గృహ యజమానులకు ఎటువంటి అభ్యంతరాలు ఉన్నను వినతులు స్వీకరించి, వాటిపై విచారణ చేసి సంక్రాంతిలోగా నివృత్తి చేయాలని మున్సిపల్ కమీషనరును జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె. చెన్నెయ్య, జిల్లా సర్వే అధికారి కె జాషువా, పురపాలక సంఘం కమీషనరు డాక్టర్ ఏ.శామ్యూల్, తహశీల్దారు యస్.శివ శంకర్, సహాయ సిటీ ప్లానర్ జి సీతారామ్, మండల సర్వేయరు ఆర్ రామ కృష్ణ, ఐటి టీమ్స్, వార్డు సచివాలయ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టీంకు ఆదిత్య విద్యార్థి ఎంపిక

ఏలూరు,మేజర్ న్యూస్:ఏలూరులో స్థానిక సత్రంపాడులో ఉన్న ఆదిత్య డిగ్రీ కళాశాలలో చదువుతున్న ఎం.రిత్విక్ ఇంటర్ యూనివర్సిటీ క్రికెట్ టీంకు ఎంపికైనట్లు ఆదిత్య కళాశాల ప్రిన్సిపాల్ వంగా వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ నన్నయ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో వైన్ కళాశాల నరసాపురం లో జరిగిన క్రికెట్ సెలక్షన్లు ఏలూరు ఆదిత్య డిగ్రీ కళాశాల లో బీకాం కంప్యూటర్స్ మూడవ సంవత్సరం చదువుతున్న ఎం రిత్విక్ ను నన్నయ్య యూనివర్సిటీ క్రికెట్ టీం కు సెలెక్ట్ చేసినట్టు ఆయన తెలిపారు. జనవరి 7 నుండి 16 వరకు హిందుస్థాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చెన్నై నగరంలో జరిగే ఈ క్రికెట్ పోటీల్లో నన్నయ్య యూనివర్సిటీ తరపున ఎం రిత్విక్ ఆడుతాడని పేర్కొన్నారు. అనంతరం క ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్. శేషారెడ్డి, సెక్రెటరీ డాక్టర్.ఎన్ సుగుణ రెడ్డి ,అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ బిఐవిఎల్ నాయుడు, ఎం.రిత్విక్ ను అభినందించారు.

గ్రామ సచివాలయ భవనాన్ని, సీసీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే వెంకట ప్రతాప్

ఆగిరిపల్లి, మేజర్ న్యూస్: మండలంలోని వట్టిగుడుపాడు గ్రామంలో రూ.40 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని మరియు సిసి రోడ్లను శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు బుధవారం పూజా కార్యక్రమంలో నిర్వహించి, ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పాలన అందించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను, ప్రజల ఇళ్ల ముంగిటకే అందించేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామ వాలంటీర్, గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థలను రూపొందించారని తెలిపారు.ఈ నెల నుంచి అవ్వ,తాతలకు, అక్క, చెల్లెమ్మలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఈనెల (జనవరి) నుండి 3000 రూపాయలు పెన్షన్ ఇచ్చి, మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. ప్రజల కష్టాలు తెలిసిన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టే ఇచ్చిన హామీలను ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ళ అనూష ఇస్సాకు, జెడ్పిసి పిన్ని బోయిన వీరబాబు, గ్రామ సర్పంచ్ యలవర్తి ప్రకాష్, వైసీపీ మండల కన్వీనర్ పల్లగాని నరసింహారావు, తహసిల్దార్ ఎం.ఉదయ్ భాస్కర్,ఎంపీడీవో పి.శంకర్రావు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పదవీకాలం పొడిగింపు

ముదినేపల్లి ,మేజర్న్యూస్ : రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య పదవీ కాలం మరో ఏడాది పాటు పొడిగించడం పట్ల ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ప్రజాప్రతినిధులు , వైసీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.మండల పరిషత్ ప్రాంగణంలో గంటా సంధ్యను అభినందించి మాట్లాడుతూ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పదవి బాధ్యతలు నిర్వహిస్తున్నారని , మండలంలో హౌసింగ్ స్కీములో ఎక్కువ శాతం ఇండ్లు నిర్మించుకునేందుకు పథకం విజయవంతం అయ్యేందుకు చూపిన చొరవ చెప్పుకో తగినది అన్నారు. మిగతా పదవీకాలంలో ఈ పథకం ద్వారా నియోజకవర్గంలో సత్ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమ ంలో వైస్ ఎంపీపీ చోప్పర్ల సునీత , సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శీలం రామకృష్ణ , బీసీ నాయకులు కోమటి విష్ణువర్ధన్ , దాకరం పిఎసిఎస్ అధ్యక్షులు సోమ సత్యనారాయణ , సాక్షి సాయిబాబు , తాడంకి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అవ్వతాతలకు 3వేల రూపాయలు పింఛన్ అమలు చేశారు. మండల స్థానిక ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో బుధవారం ఉదయం స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు నూతన లబ్ధిదారులకు పెన్షన్ పంపిణీ చేశారు. ఈ క్రమంలో స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు,మండల కన్వీనర్ ప్రతాపనేని శ్రీనివాసరావు, జెడ్పిటిసి చిగురుపల్లి శామ్యూల్, సొసైటీ చైర్ పర్సన్ గుర్రాల లక్ష్మణ్, రుద్ర శివ, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, అచ్చుత ఏసుబాబు,మండల అధికారులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ సీఎం కావాలని సైకిల్ యాత్ర

ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి అరాచక పాలన నుంచి విముక్తి పొందాలంటే జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సీఎం కావాలని కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జి బండారు శ్రీనుబాబు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో భవాని మాల దీక్ష స్వాములు చేస్తున్న సైకిల్ యాత్ర బుధవారం ఉదయం చిన్న వెంకన్న సన్నిధికి చేరుకొన్న భవాని స్వాములందరూ స్వామివారిని అమ్మవారినిదర్శించుకుని పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం వారికి కలిసిన జనసైనికులతో ఈ యాత్ర విజయవాడ వరకు కొనసాగిస్తామని భవాని స్వాములు తెలిపారు.